పేదల సంక్షేమానికి పెద్దపీట

- కేంద్ర సమాచార శాఖ మంత్రి మురుగన్

ప్రచారం చేస్తున్న చేస్తున్న కేంద్ర మంత్రి మురుగన్

బిజినేపల్లి, మే 7: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని కేంద్ర సమాచార శాఖా మంత్రి మురుగన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంమైన బిజినేపల్లిలో బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ సారథ్యంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి రాబోతుందన్నారు. అవినీతి లేని పాలన అందిస్తూ, దేశ రక్షణ, సనాతన ధర్మాన్ని కాపాడుతున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికారి ప్రతినిధి దిలీపాచారి, నాయకులు రాజవర్ధన్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, భూషయ్య, నారాయణ చారి, తిరుపతిరెడ్డి, రమేశ్‌గౌడ్, తిరుపతయ్య, రఘుబాబు, నిరంజన్, రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం : ఎంపీ రాములు

ఉప్పునుంతల : సదగోడులో ప్రచారం చేస్తున్న ఎంపీ రాములు

ఉప్పునుంతల, మే 7: బీజేపీతోనే సుస్థిరపాలన, అభివృద్ధి సాధ్యమవుతుందని నాగర్‌కర్నూల్ ఎంపీ పి.రాములు అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని ఉప్పునుంతల, సదగోడు, మొల్గర, పెద్దాపూర్ తదితర గ్రామాల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రజలు మొత్తం నరేంద్రమోదీ పాలనను కోరుకుంటున్నారన్నారు. మూడోసారి ముచ్చటగా 400 సీట్లతో బీజేపీ అధికారం చేజిక్కించుకోవడం ఖాయమన్నారు. తాను ఎన్నో ఏండ్లుగా ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా మీకు సేవ లందించానని ఈసారి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన కుమారుడు భరత్ ప్రసాద్ గెలిపించాలని కోరారు. ముచ్చటగా మూడోసారి ప్రధాని అవుతాడని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 11వ తేదీన వనపర్తిలో కేంద్ర హోం శా ఖ మంత్రి అమిత్‌షా బహిరంగ సభ ఉంటుందన్నారు. సభకు బీజేపీ శ్రేణులు అధిక సంఖ్య లో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్ రెడ్డి, మంగ్యానాయక్ పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, మే 7 : ప్రధాని నరేంద్ర మోడీ సేవలు దేశానికి ఇంకా ఎంతో అవసరమని బీజేపీ తాలూకా ఇన్‌చార్జి శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాచూర్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని ఉపాధి కూలీలతో మాట్లాడారు. బీజేపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో బాలస్వామి, జంగయ్య, గంగాధర్‌రావు, సురేశ్‌రెడ్డి, గణేశ్, ప్రేమ్‌కుమార్, శంకర్ ఉన్నారు.

కోడేరులో..

కోడేరు, మే 7: మండలంలోని ముత్తిరెడ్డిపల్లి, మాచుపల్లిలో మంగళవారం బీజేపీ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు పుల్లయ్య, తుమ్మల బాలపీరు, మేడిమాకుల శేఖర్ పాల్గొన్నారు.

చెప్పేదొకటి చేసేదొకటి

అచ్చంపేటటౌన్, మే 7: కాంగ్రెస్ నాయకులు చెప్పేదొకటి చేసేదొకటని ఎంపీ రాములు అన్నారు. అచ్చంపేట పట్టణంలోని తన నివాసం లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలుపు కోసం పార్టీ శ్రేణులు, కేంద్ర మంత్రి మురుగన్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ తదితరులు విస్తృత ప్రచారం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో తన ఉనికి కోల్పోతాననే భయంతో బీజేపీని అప్రతిష్ట పాలు చేయాలని కుట్రలు పన్నుతున్నాడన్నారు. ఎవరెన్ని చేసినా నరేంద్రమోదీ ము

పదేండ్లలో బీజేపీ చేసింది శూన్యం : ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఉప్పునుంతల, మే 7: కేంద్రంలో పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే పనులు ఒక్కటికూడా చేయలేదని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ కాంగ్రె స్ హయాంలోనే ఎంతో అభివృద్ధి జరిగిందని, మహిళలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు, హక్కులు కల్పించిందన్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లురవి సతీమణి భాన్సిదేవి, మాజీ సర్పంచ్ సరిత, జెడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి, నాయకులు మోపతయ్య, అనంతరెడ్డి, నర్సింహారెడ్డి, నిరంజన్‌రెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై
పూర్తి అవగాహన ఉండాలి

- ఎన్నికల సాధారణ పరిశీలకుడు రుచేశ్ జైవన్షీ, రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్

మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి జైవన్షీ, ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, మే 7: మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల విధులపై పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని అప్పుడే పోలింగ్ తీరును నిశితంగా పరిశీలించగలరని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేశ్‌జైవన్షీ, రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మాక్ పోలింగ్ అనంతరం చేపట్టే పోలింగ్ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా జరుగుతున్నాయా లేదా అనేది నిశితంగా పరిశీలించి, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రొసిడింగ్, సహాయ ప్రొసిడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిస్తున్న విధులను గమనించాలని, టెండర్, ఛాలెంజ్ ఓటింగ్ జరిగితే వాటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే పోలింగ్ ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించడం వరకే మైక్రో అబ్జర్వర్ల బాధ్యత అని, ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో జోక్యం చేసుకోకూడదని పరిశీలకులు జైవన్షీ తెలిపారు. పోలింగ్ ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో రిజర్వు సిబ్బందితో కలుపుకొని 385 మంది మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇస్తున్నామన్నారు. మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం విధులునిర్వహించాలని, ఎక్కడ జోక్యం చేసుకోరాదన్నారు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. 6 గంటలలోపు పోలింగ్ కేంద్రంలోనికి వచ్చిన ఓటర్లకు వరసక్రమంలో పోలింగ్ నిర్వహించాలన్నారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణను అర్థం చేసుకొని సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల ట్రైనింగ్ అధికారి గోపాల్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి
బుద్ధి చెప్పాలి

- ఆర్‌ఎస్‌పీని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం
- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతన్న బీరం హర్షవర్ధన్‌రెడ్డి

పెంట్లవెల్లి, మే 7 : అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మేసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీటీసీ చిట్టెమ్మ నివాసంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిస్వార్థపరుడైన బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి పదేండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. అలా గే ఆరు గ్యారెంటీల హామీతో గద్దెనెక్కిన కాం గ్రెస్ ప్రభుత్వం నాలుగు నెలలైనా ఒక్కటి కూడా సక్రమంగా అమలు చే యకుండా తిరిగి పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి మోసం చేసేందుకు వస్తుందని ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలతో కారుగుర్తుకు ఓటు వేయించి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్లమె ంట్ ఎన్నికల కొల్లాపూర్ ఇన్‌చార్జి ఆంజనేయు లు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పోతుల వెం కటేశ్వర్లు, మండల నాయకులు రాజేశ్, సురేందర్‌గౌడ్, విండో చైర్మన్ విజయరామారావు, టౌన్ ప్రెసిడెంట్ సుమన్‌గౌడ్, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రఫీ, రామకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఉస్సేన్, కొండూరు ఎంపీటీసీ వెంకటేశ్, నాయకులు డాక్టర్ బ్రహ్మయ్య, నాగరాజు, నర్సింహ, రాజు, గౌస్, మధుసూదన్‌గౌడ్, రవిగౌడ్ పాల్గొన్నారు.

మరోసారి మభ్యపెట్టేందుకు..

కొల్లాపూర్ రూరల్, మే 7: అసెంబ్లీ ఎన్నికల్లో మాయమాటలు చెప్పి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ మరోసారి మభ్యపెట్టేందుకు వస్తోందని ప్రజలు గుర్తించాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన కొల్లాపూర్‌లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డికి పట్టణ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మీ పాలనలో కొల్లాపూర్ ప్రశాతంగా ఉండేదని మాయ మాటలు నమ్మి మోస పోయామని, భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి పొరపాటు చేయమని ప్రజలు బీరం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీరం మాట్లాడుతూ స్థానికుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపిస్తే పార్లమెంట్‌లో బీఆర్‌ఎస్ గొంతుకతో తెలంగాణ ప్రాంతానికి న్యాయం జరుగుతుందన్నారు. ఆయన వెంట స్పోర్ట్స్ అథార్టీ మాజీ చైర్మన్ ఆంజనేయులు గౌడ్ ఉన్నారు.

కారు గుర్తుకు ఓటేద్దాం
ఆర్‌ఎస్‌పీని గెలిపించుకుందాం

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ విజితారెడ్డి
- చెర్కూర్, బర్కత్‌పల్లి, నారాయణపూర్‌లో జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం

వెల్దండ : చెర్కూర్‌లో కారు గుర్తుకు ఓటేయాలని అవ్వను అడుగుతున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ, మే 7 : నాగర్‌కర్నూల్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపు కోసం పార్టీలకతీతంగా ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి, వెల్దండ జెడ్పీటీసీ విజితారెడ్డి అన్నారు. మండలంలోని చెరుకూరు, బర్కత్‌పల్లి, నారాయణపూర్‌లో మంగళవారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలన్నారు. కొట్రలో ఉపాధి హామీ కూలీలను కలిసి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేండ్లలో చేసిన అభివృద్ధిని వివరించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టారాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ హైజాక్, మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్ నర్సింహముదిరాజ్, రైతుబంధు సమితి అధ్యక్షుడు భాస్కర్‌రావు, ఎంపీటీసీ రాములు, కృష్ణయ్య, వెంకటేశ్వర్‌రావు, మల్లేశ్, మైసయ్య, ఎండీ అలీల్, లాలయ్య, యాదయ్య, మల్లయ్య, జంగయ్య, రామచంద్రయ్యగౌడ్, వెంకటయ్య, కొండల్, రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే నష్టపోతాం

ఉప్పునుంతల, మే 7: అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలతో మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్, మతం పేరుతో ప్రజల్లో విద్వేషాలను సృష్టిస్తున్న బీజేపీ అభ్యర్థులకు ఓటేస్తే నష్టపోతామని అచ్చంపేట పాలశీతలీకరణ కేంద్రం చైర్మన్ గోపాల్‌రెడ్డి ఓటర్లకు సూచించారు. మంగళవారం ఆయన బీఆర్‌ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్‌ఎస్‌ప్రవీణ్‌కుమార్‌కు మద్దుతుగా మండలంలోని గట్టుకాడిపల్లిలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్‌పార్టీని చిత్తుగా ఓడించాలని కోరారు. కారు గుర్తుకు ఓటేసి ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, సుధాకర్, కుర్మయ్య, మల్లయ్య, రాజు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి..

కల్వకుర్తి/కల్వకుర్తిరూరల్, మే 7 : మే 13 న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మార్చాల బీఆర్‌ఎస్ నాయకులు కోరా రు. మంగళవారం కల్వకుర్తి మండలం మార్చా ల, తాండ్ర గ్రామాల్లో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కారుగుర్తు కు ఓటు వేయాలని కోరుతూ ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేసి బీఆర్‌ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మల్లేశ్, మదన్‌మోహన్‌రావు, కిశోర్ ఉన్నారు.

తిమ్మాజిపేట : తుమ్మలకుంటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, మే 7 : మండలంలోని తిమ్మాజిపేట, తుమ్మలకుంట, ఆవంచ, ఎదిరేపల్లి గ్రామాల్లో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీ ఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జోగుప్రదీప్, ఎంపీ పీ రవీంద్రనాథ్‌రెడ్డి, నాయకులు వేణుగోపాల్ గౌడ్,హుస్సేని, స్వామి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

- నాగర్‌కర్నూల్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

నరేశ్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్‌ఎస్‌పీ

కల్వకుర్తి రూరల్, మే 7 : తలకొండపల్లి మండలం వెల్జాల్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నరేశ్, పరశురాములు కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలని బీఆర్‌ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో నరేశ్ మృతదేహానికి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, మండలాధ్యక్షుడు విజయగౌడ్ నివాళులర్పించి మృతుల కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కారుకు బైకు ఢీకొని మృతి చెందిన నరేశ్, పరశురాములు కుటుంబసభ్యులకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని వారి కుటుంబసభ్యులు పాలమూరు చౌరస్తాలో రాస్తారోకో చేపట్టగా కాంగ్రెస్ నాయకులు, పోలీసులు వారికి సర్ది చెప్పి రాస్తారోకోను విరమింపజేశారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవి మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి వారికి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పోస్టు మార్టం అనంతరం మృతదేహాన్ని వారి స్వగ్రామానికి తరలించారు. కార్యక్రమంలో నాయకులు ఇందిరాశోభన్, ఆనంద్‌కుమార్, భూపతిరెడ్డి, సంజీవ్, రాములు ఉన్నారు.

బాధితులకు గువ్వల పరామర్శ

రేకులు పడిపోయిన ఇంటిని పరిశీలిస్తున్న గువ్వల బాలరాజు

అచ్చంపేటరూరల్, మే 7 : మండలంలోని నడింపల్లిలో ఈదురుగాలులకు ఇంటిపై రేకులు పడిపోయి నష్ట పోయిన బాధితులను మంగళవారం బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పరామర్శించారు. ఈ సందర్భంగా పైకప్పు రేకులు వేసుకోడానికి ఆర్థిక సాయం అందిస్తానని బాధితులకు భరోసా కల్పించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ గౌడ్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు రవీందర్ గౌడ్, నాయకులు అజయ్‌కుమార్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

మృతుల బంధువుల ధర్నా

- ఎమ్మెల్యే కశిరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు
- బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్

కల్వకుర్తి, మే 7 : తలకొండపల్లి మండలం వెల్జాల గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నరేశ్, పరశురాములు కుటుంబ సభ్యులు, బంధువులు మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఎ మ్మెల్యే కారు అతివేగంగా రావడంతోనే తమ బిడ్డలకు చెందిన ద్విచక్రవాహనం ఢీకొన్నద ని ఆరోపించారు. ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రో డ్డు ప్రమాదానికి బాధ్యత వహిస్తూ ఎమ్మెల్యే కశిరెడ్డి తమ కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పోలీసుల జోక్యంతో బాధితులు ధర్నా విరమించారు.

కేటీఆర్ రోడ్‌షోను విజయవంతం చేద్దాం

బల్మూరు, మే7: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ నాయకుడు, సింగిల్ విండో చైర్మన్ నర్సయ్య, బీఆర్‌ఎస్ నాయకులు వెంకటయ్య,కరుణాకర్‌రావు మంగళవారం ప్రకటనలో పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. అచ్చంపేట పట్టణంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్న రోడ్‌షోకు మండల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

బీజేపీని ఓడించాలి

నాగర్‌కర్నూల్, మే 7: అఖిల భారత రై తు సంఘాలకు ఇచ్చిన హామీలను అమలు చేయని బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగి న బుద్ధి చెప్పాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాసులు అన్నా రు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన రైతు సంఘం జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండేండ్ల కిందట రైతు సంఘాల ఆందోళనతో దిగొచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడు రైతు చట్టాలను రద్దు చేయడంతోపాటు విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకుంటామని, రైతులు పండించే పంటలకు మద్దతు నిర్ణయించి పార్లమెంట్‌లో చట్టం చేస్తామని రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతాంగాన్ని మోసం చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని కోరారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

మన్నెను భారీ మెజార్టీతో గెలిపించాలి

ప్రచారం చేస్తున్న నాయకులు

ఊర్కొండ, మే 7 : బీఆర్‌ఎస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని ముచ్చర్లపల్లి, ఊర్కొండ, నర్సంపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామాల్లో ప్రచారం చేస్తు పదేండ్లలో బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ మహబూబ్‌నగ ర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

వాగ్దానాలను తుంగలో తొక్కిన బీజేపీ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

కోడేరు, మే 7: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందని సీపీఎం మండల కార్యదర్శి నర్సింహ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని సీపీ ఎం పార్టీ ముద్రించిన బీజేపీ బందీఖానా నుం చి దేశాన్ని విముక్తి చేద్దాం అనే పుస్తకాన్ని మంగళవారం మండల కేం ద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పేద వాడి అకౌంట్లో రూ.15లక్షలు జమ చేస్తామన్న మోదీ వాగ్దానం నేటికీ అమలు చేయలేదన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధుల్లో కోతలు విధిస్తూ కూలీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు ఈశ్వర్, ఎండి మాలిక్, వరప్రసాద్, రాజేశ్, వెంకటయ్య, శివుడు, లక్ష్మయ్య, ఆదిభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

- డీసీహెచ్‌ఎస్ రమేశ్‌చంద్ర

ఉప్పునుంతల, మే 7: రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా దవాఖానల సమన్వయకర్త (డీసీహెచ్‌ఎస్) డాక్టర్ రమేశ్ చంద్ర వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆయన ఉప్పునుంతల ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలోని అన్ని విభాగాలను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగితెలుసుకున్నారు. అనంతరం జూన్ మొదటి వారంలో నిర్వహించనున్న కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు కావాల్సిన పరికరాలు, వసతులపై వైద్య సిబ్బందితో సమీక్షించారు. ఎండాకాలం దృష్ట్యా సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, రోగులకు మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వ దవాఖానపై నమ్మకం కలిగేలా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు రమాకాంత్, శివలీల, ఫార్మసిస్ట్ శ్రీనివాసులు, స్టాఫ్‌నర్స్ వెంకటమ్మ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ విజయానికి ప్రజల ఆరాటం

వంగూరు, మే 7 : పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ ఎంపీ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆ ర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ విజయం కోసం ప్రజలు ఆరాటపడుతున్నారని బీఆర్‌ఎస్ నేతలు గణేశ్‌రావు, రాజేందర్‌రెడ్డి, నరేందర్‌రావు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నాగర్‌కర్నూల్ ప్రాంత వాసి అయిన మాజీ ఐపీఎస్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో అచ్చంపేటలో బుధవారం నిర్వహించే మాజీ మంత్రి కేటీఆర్ రోడ్డుషోకు మండలంలోని బీఆర్‌ఎస్ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

సమావేశంలో నాయకులు ఎల్లాగౌడ్, సురేందర్, అంజి, లక్ష్మణ్, బాలస్వామిగౌడ్, శేఖర్ పాల్గొన్నారు.

ఈదురు గాలుల బీభత్సం

కోడేరు, మే 7 : మండలంలో సోమవారం రాత్రి ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. ఉరుములు, మెరుపులు రావడంతో పిడుగుపడి తండాలోని నేనావత్ మాణిక్యమ్మకు చెందిన గడ్డివాము దగ్ధమైంది. ఈక్రమంలో పక్కనే ఉన్న శునకం కూడా మృతిచెందింది. పశువులు పాకలో ఉండడంతో పెను ప్రమాదం తప్పిందని తండావాసులు తెలిపారు. అదేవిధంగా బాడుగదిన్నె, బాడుగదిన్నెతండా, నర్సాయపల్లి, ఎత్తం గ్రామాల్లో ఈదురు గాలుల ధాటికి మామిడిచెట్లు విరిడిపడగా మామిడికాయలు నేలరాలి రైతులు తీవ్రంగా నష్టపోయారు. కొన్ని గ్రామాల్లో చెట్లు విరిగిపడగా.. కోడేరు, ఎత్తం, నాగులపల్లి, మైలారం గ్రామాల్లో వరి పంట నేలకొరిగింది. నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, మే 7: మండలంలో సో మవారం రాత్రి వీచిన ఈదురు గాలులు, వడగండ్ల వానతో రైతులకు అపార నష్టం వా టిల్లింది. తాడూర్, మర్రిపల్లి, రంగంపేట, ఉప్పునుంతల గ్రామాల్లో వీచిన గాలులకు చెట్లు నేలకొరగగా కరెంటు వైర్లు తెగిపడ్డాయి. వడగండ్ల వానతో వరిపంట దెబ్బతినడంతో పాటు గాలులకు మామిడికాయలు రాలిపడ్డాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

పిడుగుపాటుకు ఎద్దు మృతి

లింగాల, మే 7: పిడుగు పాటుకు ఎద్దు మృతి చెందిన ఘటన మంగళవారం తెల్లవారుజామున మండల కేంద్రం శివారులో చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన రైతు బునాద్రి నిరంజన్ గ్రామ శివారులోని పొలంలో రెండు కాడేద్దులను కట్టేసి ఉంచగా తెల్లవారుజాము న ఉరుములు మెరుపులతో కూడిన వర్షంతో పాటు పిడుగు పడడంతో ఎద్దు అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు.

నర్సాయపల్లిలో ఈదురు గాలులకు విరిగిపడిన మామిడి చెట్టు